అనుదినం జనపక్షం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శనివారం 08 జూలై 2023

ఎస్ఆర్ఎస్‌పికి నీటి విడుదల

నవతెలంగాణ-లక్ష్మణచాంద

కాళేశ్వరం ప్రాజెక్టు నుండి ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్ట్‌కు రివర్స్ పంపింగ్ ద్వారా నీరు విడుదల చేశారు. దీనికి బీఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు అడ్వాల రమేష్, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్ర వరప్రాదయిని అని పేర్కొన్నారు. రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని ఎత్తి పంపే విధానం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం రాష్ట్ర అభివృద్ధికి అద్దం పడుతోందన్నారు. నీటి కొరత లేకుండా ప్రతి ఎకరం పంట పండేలా కార్యాచరణ చేపట్టిన ముఖ్యమంత్రి కెసిఆర్ కృషిని రైతులు కొనియాడుతున్నారన్నారు.



రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన 'ఆదర్శ' విద్యార్థులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ కళాశాల విద్యార్థులు బూరం అక్షయ, కొప్పుల హర్షిత ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కళాశాలకు చెందిన ఎంపీసీ విద్యార్థులు అక్షయ, హర్షిత ఇంప్రూవ్మెంట్ ద్వారా 470 మార్కులకు 464 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ర్యాంకులతో సత్తా చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.



ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో

'వివేకానంద' విద్యార్థిని అద్భుత ప్రతిభ



కాగజ్‌నగర్ : జూన్ ఐదో తేదీ నుండి తొమ్మిదో తేదీ వరకు నిర్వహించిన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలలో కాగజ్‌నగర్‌లోని వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థిని అత్యధిక మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మెరుగైన ప్రతిభ కనబర్చింది. కళాశాలలో బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఉమ్ముల్ ఖైర్ మలేహా (హాల్‌టిక్కెట్ నెం. 2332100803) 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చింది. గతంలో నిర్వహించిన ఇంటర్ వార్షిక పరీక్షలలో ఈ విద్యార్థిని 440 మార్కులకు గాను 426 మార్కులు సాధించగా, మళ్లీ అడ్వాన్స్‌డ్ పరీక్షలలో ఇంప్రూమెంట్ పరీక్షలకు హాజరై 12 మార్కులు అధికంగా సాధించింది. ఈ పరీక్షలలో అన్ని సబ్జెక్టులలో 60కి 60 మార్కులు సాధించగా, ఇంగ్లీషు, హిందీ పేపర్లలో 100కు 99 మార్కులు సాధించి మొత్తంగా 438 మార్కులతో రాష్ట్రస్థాయిలో అద్భుత ప్రతిభ కనబర్చింది. ఈ విద్యార్థినిని కళాశాల కరస్పాండెంట్ అనూప్ అభినందించారు.

సైబర్ మోసాలు, ఉమెన్ సేఫ్టీపై అవగాహన

రామకృష్ణాపూర్ : పట్టణ ఎస్ఐ బి.అశోక్ ఆధ్వర్యంలో గ్రీన్ వుడ్ పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం ఉమెన్ సేఫ్టీ, సైబర్ మోసాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు ఉమెన్ సేఫ్టీ, పోలీస్, షీ టీమ్స్ ఇంపార్టెంట్స్‌పై వివరించారు. తాత్కాలిక ఆనందాల కోసం ప్రలోభాలకు, ఆకర్షణలకు గురై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మంచి లక్ష్యాలు అలవర్చుకొని పట్టుదలతో కష్టపడి ఉద్యోగాలు సంపాదించుకోవాలని తెలిపారు. చదువు వల్లనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం ఆన్‌రైడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో ఆన్‌లైన్ సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, ఇంటికి వెళ్లాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టు పక్కల వారికి గ్రామంలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ట్రాఫిక్ రూల్స్‌పై రోడ్ సేఫ్టీపై అవగాహన ఉండాలని, తల్లిదండ్రులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధిత పత్రాలన్నీ ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌చార్జి డిఎంహెచ్‌ఓపై చర్యలు తీసుకోవాలి

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా వైద్యారోగ్యశాఖలో అక్రమ డిప్యూటేషన్లకు పాల్పడ్డ ఇన్‌చార్జి డిఎంహెచ్‌ఓపై విచారణ చేపట్టి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుత ఇన్‌చార్జి డిఎంహెచ్‌ఓ అక్రమంగా, ఇష్టారాజ్యంగా డిప్యూటేషన్లు చేపట్టి లక్షల రూపాయలు తీసుకున్నారని విమర్శించారు. దీనికి సంబంధించి పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. జీఓ నెంబర్ 317ను తుంగలో తొక్కి ఈ డిప్యూటేషన్లు చేపట్టారన్నారు. తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి ఇన్‌చార్జి డిఎంహెచ్‌ఓపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన స్థానంలో మహబూబ్‌నగర్ డిఎంహెచ్‌ఓను నియమించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని, అవసరమైతే రాష్ట్ర రాజధానికి వెళ్లి ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు.

ప్రింట్ మీడియా నూతన కార్యవర్గం

ఖానాపూర్ : ప్రింట్ మీడియా నూతన కార్యవర్గాన్ని పట్టణంలోని ప్రెస్‌భవన్‌లో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రెడ్డిమల్ల ఏసుదాస్, గౌరవ అధ్యక్షులుగా ఆసూరి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎస్కే తన్వీర్, ఉపాధ్యక్షులుగా మమ్మద్ ఇద్రీస్, ములుగురి నరేందర్, కోశాధికారిగా తుమ్మనపల్లి సాంకేతవర్ధన్, ప్రచార కార్యదర్శిగా మమ్మద్ సాజిద్, జాయింట్ సెక్రటరీగా మొగిలి నర్సయ్య, మహమ్మద్ తురాబుద్దిన్, ముఖ్య సలహాదారులుగా మంత్రారాజ్యం దేవేందర్, ముజీవుద్దిన్, లాండేరి రాజారామ్, బిల్ల శంకర్, గాండ్ల రాజశేఖర్, కౌసర్ జానీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

9న బ్రాహ్మణ గర్జన విజయవంతం చేయాలి

ఆసిఫాబాద్ : బ్రాహ్మణుల ఐక్యతను చాటుతూ ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న హైదరాబాద్‌లోని సరూర్ నగర్ మైదానంలో నిర్వహించే బ్రాహ్మణ గర్జన సభకు పెద్ద ఎత్తున బ్రాహ్మణులు తరలివచ్చి విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు వైరగడ మనోజ్ కుమార్ కోరారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని పథకాలు ప్రవేశపెట్టాలని కోరారు. ప్రస్తుతం ఉన్న పథకాలలో లోపాలను సవరిస్తూ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు పాల్గొననున్న నేపథ్యంలో జిల్లా నుండి పెద్ద ఎత్తున బ్రాహ్మణులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అభయ ఆచార్య, మహేష్, శ్రీనివాస్, రామారావు, సుధాకర్, సతీష్, అనంత్, బాలకిషన్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

పెంచికల్‌పేట్ : మండలంలోని కొండపెల్లి గ్రామంలో సర్పంచ్ సంజీవ్ ఆధ్వర్యంలో పోడు భూములకు పట్టాలు పంపిణీ చేసినందుకు శుక్రవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చిత్రపటాలకు పోడు రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కొండపెల్లి గ్రామంలో 150 కుటుంబాలకు హక్కు పత్రాలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరదేశి, సుధాకర్, పోడు రైతులు సత్తన్న, సిద్దు, వెంకటేశ్, పవన్, రాజేష్, భీమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బేల : చాంద్‌పెల్లి గ్రామంలో శుక్రవారం పోడుభూములకు పట్టాలు పొందిన ఆదివాసులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కెసీఆర్, ఎమ్మెల్యే జోగు రామన్న చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోరంగే జంగ్ షావ్, ఆత్రం శాలిక్‌రావ్, మడావి భీంరావ్ పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి

జన్నారం : పార్లమెంట్, అసెంబ్లీల్లో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య, కో కన్వీనర్ కడారుల నర్సయ్య అన్నారు. శుక్రవారం జన్నారంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పుట్టుకతోనే బీసీలను రాజకీయంగా అణగదొక్కుతూ వస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బీసీలు చాలా నష్టపోయారన్నారు. బిజెపి ప్రభుత్వం వెంటనే బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించి ఆదుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో బీసీ సంఘ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ఆడెపు లక్ష్మీనారాయణ, శ్రీరాముల గంగాధర్, మూల భాస్కర్‌గౌడ్, లక్ష్మణ్ వర్మ, ఐలవేని రవి, కోడిజుట్టు రాజయ్య, పిల్లి మల్లయ్య, మామిడి విజయ్, ఆకుల నరేష్, కుంట మహేష్ పాల్గొన్నారు.

బీఎస్‌పీ విజయం ఖాయం

కాగజ్‌నగర్ : రాబోయే ఎన్నికలలో సిర్పూర్ నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ గెలువడం ఖాయమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రవీణ్ అన్నారు. శుక్రవారం ఆయన మండల అధ్యక్షులు డోంగ్రి అరుణ్‌తో కలిసి మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో పర్యటించారు. ఆ గ్రామ మహిళలు బీఎస్‌పీ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఈ గ్రామ సమస్యలను ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వాన్ని బలపరిచేందుకు గ్రామస్థులంతా నిర్ణయం తీసుకున్నారని, రాబోయే ఎన్నికలలో ఈ ఎమ్మెల్యేను ఓడించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, కిషన్ పాల్గొన్నారు.

సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు

నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్

కాగజ్‌నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెను ప్రారంభించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ముంజం ఆనంద్ కుమార్ సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. సమస్యలను పరిష్కరించేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీల్లో 50వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారని అందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, జీవో నెంబరు 60 ప్రకారం వేతనాలను పెంచాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్లు కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి 25లక్షలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగివచ్చి కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు బురం రమేష్, చేన్‌రావు, ధర్మయ్య రాజ్‌కుమార్, భాగ్య, ధర్మయ్య, పెద్దిసాయి, జనార్ధన్, నగేష్, పావని పాల్గొన్నారు.

భీమారం: డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ జీపీ కార్మికులు ఎంపీఓ సతీష్‌రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. సీఐటీయు, ఏఐటీసీ, టీజీకేటీయూ, ఐఎఫ్‌టీయూ, తెలంగాణ గ్రామ పంచాయితీ కార్మిక సంఘాలతో ఏర్పడిన జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలని, పిఆర్‌సిలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూ.19వేలు చెల్లించాలని, ఆ లోపు జీ.వో నెం.60లో పేర్కొన్న వేతనాలను కేటగిరీల వారీగా నెలకు రూ.15,600, కారోబార్, బిల్ కలెక్టర్లకు,



ఇతర స్కిల్డ్ సిబ్బందికి రూ.19,500 చెల్లించాలని డిమాండ్ చేశారు.

కౌటాల : గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఎంపీడీఓ కార్యాలయం ముందు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా జీపీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు జాడె మొరేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, ఇప్పటికైనా స్పందించిన కార్మికుల సమస్యలను పరిష్కరించి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

సిర్పూర్(టి) : గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె కొనసాగుతోంది. కార్యక్రమంలో మండల కార్యదర్శి మాజిత్ అలీ, లక్ష్మి, భీమయ్య, నగేష్, తార, దుర్గా, మారుతి, రాజన్న, సంజీవ్, రాజ్‌కుమార్, వినోద్, ధర్మారావు, బాలు, ఆసిఫ్ పాల్గొన్నారు.

బెజ్జూర్ : గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ముందు సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండలాధ్యక్షుడు వసంత్ మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది బాపు, అజీజ్, రాజాం, భాస్కర్, మాధవరావు పాల్గొన్నారు.

రెబ్బెన : గ్రామ పంచాయతీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం శ్రమ దోపిడీకి గురిచేస్తుందని, న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు రెండో రోజు నిరవధిక రిలే దీక్షను ప్రారంభించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు సుధాకర్, రమేష్, శంకర్, వెంకటేశం, దేవాజీ, లక్ష్మి పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు కదం తొక్కారు. ఆదిలాబాద్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరవధిక దీక్షలకు పూనుకున్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ ఆశన్న అన్నారు. నాటి నుండి నేటివరకు 11వ పిఆర్సీని వర్తింపజేయాలని గ్రామపంచాయతీ కార్మికులు పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు.



సిర్పూర్(టి)



ఆదిలాబాద్‌రూరల్

బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్ ప్రమోషన్ ఇవ్వాలి



నవతెలంగాణ-నస్పూర్

240 మస్టర్లకుగాను 190 మస్టర్లు చేసిన బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్ ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 6 గనిలో శ్రీరాంపూర్ బ్రాంచ్ గౌరవ అధ్యక్షుడు మిడివెల్లి శంకర్ అధ్యక్షతనశుక్రవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. 190/240 చేసిన బదిలీ వర్కర్లకి జనరల్ మజ్దూరు ఇవ్వడం ఆలస్యం చేయడం వల్ల వారికి భవిష్యత్తులో వచ్చే ఎస్ఎల్‌పిలో నష్టం కలుగుతుందని, దాంతో పాటే సీనియారిటీ కూడా కోల్పోవాల్సి వస్తున్నందున ప్రతి సంవత్సరం మస్టర్లు నిండిన వెంటనే జనరల్ మజ్దూర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ప్రకటించిన సంస్థకు వచ్చిన 700 కోట్ల లాభాలను వెంటనే కార్మికులకు పంచాలన్నారు. యాజమాన్యం మెడికల్ కాలేజీ కోసం 500 కోట్లు కేటాయిస్తే కేవలం ఐదు శాతం రిజర్వేషన్ కల్పించడం అన్యాయమన్నారు. ఇన్కం టాక్స్ రిటర్న్ చేయాల్సి ఉండగా అన్ని గనులపై పూర్తిస్థాయిలో ఫామ్ 16 ఇవ్వలేదని, ఫామ్ 16తో పాటు ఫామ్ 12బి సైతం కార్మికులకు ఇవ్వాలని, దానికై సరిపడా సిబ్బందిని, కంప్యూటర్, ప్రింటర్లను సమకూర్చాలని డిమాండ్ చేశారు. క్వార్టర్ ఉన్న కార్మికులకు ఫామ్ 12బిలో అకామిడేషన్ పేరిట ఎంత ఆదాయాన్ని చూపెడుతున్నారో దానిపైన టాక్స్ పడుతుందని అందుకనే సీఐటీయూగా ఎవరి క్వార్టర్ వారికే ఇవ్వాలని పోరాటం చేస్తున్నామని, కార్మికులు ఈ విషయాన్ని గమనించి అర్థం చేసుకోవాలని కోరారు. గుర్తింపు సంఘం కాల పరిమితి ముగిసిందని ఎన్నికలు పెడతామన్న యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు వెనక్కి తగ్గి, అన్ని యూనియన్లకు సమానంగా చూస్తామని చెప్పి కింది స్థాయిలో జరిగే సమావేశాలకు పిలవడం లేదని, ఇప్పటికైనా యాజమాన్యం కార్మిక సమస్యలపై అన్ని యూనియన్లతో కొత్త మైన్,సేఫ్టీ, క్యాంటీన్ కమిటీలను ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 11వ వేతన ఒప్పందం ప్రకారం ఎల్టీసీ, ఎల్ఎల్టీసీలు అమలు చేయాలని, ఆలస్యం చేయడం వల్ల కార్మికులకు భవిష్యత్తులో నష్టపోయే అవకాశం ఉందని, మెటర్నిటీ లీవ్‌ల సర్క్యులర్లను విడుదల చేయాలని పేర్కొన్నారు. అనంతరం సీఐటీయూ సొంతింటి పథకం కోసం చేస్తున్న పోరాటాన్ని దగ్గరగా గమనించిన యువ ఉద్యోగులు పలువురు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి సమక్షంలో యూనియన్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, కస్తూరి చంద్రశేఖర్, నరేష్, సాయిల శ్రీనివాస్, ఆవునూరు మహేష్, గంగాధరచారి, ఆషాడం రమేష్, తోట విజయ్, పుప్పాల రవీందర్, వెంకటేష్ పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

- 10, 11 తేదీల్లో సమ్మె
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్

నవతెలంగాణ - రెబ్బెన

ఎన్‌హెచ్ఎం స్కీంలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సుప్రియకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారుగా 20సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద, బడుగు బలహీన వర్గాల ఆరోగ్యాన్ని కాపాడడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ ఈ నెల 10 11వ తేదీల్లో సమ్మె ఉంటుందన్నారు. ఈ సమ్మెలో రాష్ట్రంలోని సెకండ్ ఏఎన్ఎంలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. 10వ తేదీన ఛలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే వంద శాతం గ్రాస్ సాలరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, హెల్త్ ఇన్సూరెన్స్ రూ.10 లక్షలు కల్పించాలని డిమాండ్ చేశారు. మరణించిన ఏఎన్ఎం కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, తక్షణమే పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, సాయంత్రం 6దాటిన తర్వాత ఎలాంటి పనులు చెప్పవద్దన్నారు. పని ఒత్తిడి తగ్గించాలని సూచించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు వెంటనే



స్పందించి సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు సుశీల, ప్రమీళ, సునీత, తులసీ, వనిత, పద్మ పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలు

తెరుచుకోకపోవడం సిగ్గుచేటు

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి కిరణ్



నవతెలంగాణ-కాగజ్‌నగర్

జిల్లాలో ఇప్పటి వరకు ఎస్టీ ఆశ్రమ పాఠశాలలు తెరుచుకోకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి కిరణ్ విమర్శించారు. శుక్రవారం కాగజ్‌నగర్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలకు రావాల్సిన బిల్లులు ఇప్పటి వరకు రాకపోవడంతో పాఠశాలల్లో భోజనాలు ప్రారంభం కాలేదని, ఈ కారణంగా ఆశ్రమ పాఠశాలలకు విద్యార్థులు రావడం లేదని అన్నారు. బిల్లులు సకాలంలో రాకపోవడంతో నాసిరకం భోజనాలతో గతేడాది జిల్లాలో 8 మంది విద్యార్థులు మృతి చెందారని అన్నారు. జిల్లా కార్యదర్శి తుమ్మిడె భీమేష్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యాబోధన కుంటుపడుతోందని అన్నారు. కనీసం విద్యావాలంటీర్లనయినా నియమించి బోధన సక్రమంగా సాగేలా చూడాలని అన్నారు. మన ఊరు మన బడి కింద మంజూరైన పనులను నాసిరకంగా చేపడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్ సతీష్, ఉపాధ్యక్షులు చిరంజీవి, ఎస్‌కె జాఫర్, సాయికుమార్, సహాయ కార్యదర్శులు డి నవీన్, ఎస్ సాయి, జిల్లా కమిటీ సభ్యులు కె సాయిరాం, ఎస్ నితీష్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లు నెరవేర్చాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ అన్నారు. శుక్రవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు కలెక్టరేట్ ఎదుట దీక్షలు చేపట్టారు. జీఓ నెంబర్ 8 ప్రకారం వేతనాలను ఎరియర్స్‌తో సహా చెల్లించాలని విలాస్ అన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. మెనూను సవరించి అందుకు తగ్గట్టుగా బడ్జెట్ కేటాయించాలని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణను అక్షయపాత్ర వంటి స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే ఆలోచనను వెంటనే విరమించుకోవాలన్నారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, గుర్తింపు కార్డులను ప్రభుత్వమే ఇవ్వాలని, అక్రమ తొలగింపులు అరికట్టాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, ప్రమాదబీమా, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

రోడ్డు భద్రత నిబంధనలపై డ్రైవర్లకు అవగాహన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ప్రయాణికులకు మెరుగైన సురక్షిత సేవలు అందించాలని ఆర్టీసీ డిప్యూటీ రీజనల్ మేనేజర్ సురేష్ చౌహాన్ సూచించారు. శుక్రవారం ఆర్టీసీ డిపోలో ట్యాక్ట్(టీఏసీటీ) కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిపో మేనేజర్ కల్పన, చోల ఎంఎస్ కంపెనీ మేనేజర్ సుబ్బారావుతో కలిసి శుక్రవారం ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఆరు డిపోల నుండి డ్రైవర్లు, అద్దె బస్సు డ్రైవర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వంద మందిని రెండు బ్యాచులుగా విడదీసి రోడ్డు భద్రత నిబంధనలు, ఆరోగ్య సూత్రాలు అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. వారి సందేహాలను నివృత్తి చేస్తూ అనేక విషయాలపై వివరించారు. ముఖ్యంగా రోడ్డు భద్రత నియమాలు తూచా తప్పకుండా పాటించి ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకూడదని అన్నారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని అతిథులు సూచించారు.

10న అంగన్వాడీల పాదయాత్ర విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



అంగన్వాడీ టీచర్ల, ఆయాల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 10న జిల్లా కేంద్రంలో చేపట్టే పాదయాత్ర, నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని అంగన్వాడి సంఘం నాయకులు కోరారు. డిడబ్ల్యూవో సావిత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్‌కు ప్రమాదకరమైనటువంటి 2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ మినీ టీచర్స్‌కు రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్‌కు రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. వీటితోపాటు ముఖ్యమైన 20 డిమాండ్లు పరిష్కరించాలని, వీటి పరిష్కారం కోసం జూలై 10వ తేదిన ప్రభుత్వ ఆసుపత్రి నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు చేపట్టే పాదయాత్ర విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు సువర్ణ, లక్ష్మి, ధనలక్ష్మి, సరోజ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
శనివారం 08 జులై 2023

వరల్డ్ విజన్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని కనకపూర్ గ్రామంలో వరల్డ్ విజన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 91 మంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి కరుణ్ మాట్లాడుతూ సంస్థ నిరుపేద విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుక్కు రాజవ్వ ముత్తన్న, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి భూమేష్, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆర్థిక అక్షరాస్యతపై ఐకేపీ ఆధ్వర్యంలో సమావేశం

నవతెలంగాణ-కడెం

ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలు ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా శుక్రవారం అంబారిపేట్‌ల ఐకేపీ సిబ్బంది ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశంలో ఐకేపీ ఏపీఎం రాజారాం హాజరై మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలు, ఆర్థిక అక్షరాస్యతపై, సభ్యుల వ్యక్తి గత ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఐకేపీ ఏపీఎం తెలియజేశారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కొప్పుల లక్ష్మి లచ్చన్న సీసీ జ్యోతి, సీఎస్‌పీ మౌనిక, ఎంఎస్‌ఎ లింగన్న, వేణు, కవిత మహిళ సంఘల సభ్యులు పాల్గొన్నారు.



పోడు భూముల పట్టాల పంపిణీ

- ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్

నవతెలంగాణ-కడెం

మండలంలో కొండుకూర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే రేఖాశ్యాం నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై పోడు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 750 మంది పోడు భూమి రైతులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన ఆదివాసీ ప్రజలు ఎన్నో ఏండ్లుగా ఎదుర్కొంటున్న సమస్య పోడు భూముల సమస్య అని అన్నారు. సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంగా పోడుభూమి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఖానాపూర్ నియోజకవర్గంలో రెండు రోజులుగా పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం గిరిజన ప్రాంతాల్లో పండుగ వాతావరణంలో నెలకొందని అన్నారు. ఆదివాసీ గిరిజనులకు మెరుగైన వైద్యం అందిస్తు, కంటి వెలుగు వంటి కార్యక్రమాన్ని అమలు చేశారని అన్నారు. వైద్యాధికారులు, గిరిజనుల గ్రామాల గూడాలకు తిరుగుతూ సేవలు అందిస్తున్నారని అన్నారు. పట్టాలు అందుకున్న పోడు రైతులకు రైతుబంధు, రైతుబీమా, త్రిఫేజ్ కరెంట్ ఇస్తామని అన్నారు. ఇకపై అటవీని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఇకపై అడవి జోలికి వెళ్లవద్దని సూచించారు. ఇంకా అటవీ అధికారుల వేధింపులు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా, నిర్మల్ జిల్లా జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి రఫీక్, వైస్ ఎంపీపీ కట్ట శ్యాంసుందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గొల్ల వేణుగోపాల్, ఆత్మ కమిటీ చైర్మెన్ కానూరి సతీష్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, గిరిజన, ఆదివాసీ ప్రజలు పాల్గొన్నారు.


కడెం

బోథ్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ పోడు భూముల పట్టాలు అందజేయడం జరుగుతుందని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని పిప్పల్‌దరి గ్రామంలోని పోడు భూముల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పోడు రైతుల సమస్యలు పరిష్కరించేందుకే పట్టాలు అందజేస్తోందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీధర్‌రెడ్డి, విజయ్, పీఏసీఎస్ చైర్మెన్, కదం ప్రశాంత్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తలమడుగు : మండలంలోని ఝరి గ్రామంలో 106 మంది గిరిజనులకు పోడు భూములకు హక్కు పత్రాలను శుక్రవారం జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి గిరిజనుల పోరాటంతో ఈ రోజు పట్టాలు రావడం జరిగిందని తెలిపారు. పోడు భూములకు హక్కు పత్రాలతో ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ దివ్య మాధవ్, సర్పంచ్ రఘునాథ్, ఎంపీఓ దిలీప్, ఏఈఓ రమేష్, మాజీ సర్పంచ్ జనక్ పటేల్, సొసైటీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, సెక్రటరీ వినోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాష్ రావు, సుంకిడి ఎంపీటీసీ గౌరమ్మ వెంకన్న, గ్రామస్తులు రాజు, జైతు పటేల్ పాల్గొన్నారు.


తలమడుగు

ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-నిర్మల్

ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో స్వీపర్ల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. జిల్లా ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లకు వేతనాలు పెంచాలన్నారు. జిల్లా, మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలల పరిధిలో గత 40 సంవత్సరాలుగా నెలకు రూ.5 నుంచి నేటికీ రూ.5వేల 200 నిర్ణీత వేతనంపై పూర్తిస్థాయి పని గంటలు పాఠశాలలో స్వీపర్‌గా పనిచేస్తున్నారని అన్నారు. ఈ వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బతుకులు బాగుపడతాయని అనుకుంటే, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ఎద్దేవాచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో రూ.19వేలు ఇస్తున్నారన్నారని అన్నారు. 40 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న జిల్లా, మండల పరిషత్ స్కూల్ స్వీపర్లను రెగ్యులర్ చేయాలని అన్నారు. కనీస వేతన మంజూరు చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. అర్హతను బట్టి స్వీపర్లకు పదోన్నతులు ఇచ్చి పాఠశాలలో ఖాళీగా ఉన్న ఆఫీస్ సబార్డినేట్, అటెండర్ పోస్టుల్లో భర్తీ చేయాలని అన్నారు. శ్రీ ఏవీఎస్ రెడ్డి హైపవర్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని అన్నారు.10వ పీఆర్సీ సిఫారసులు అమలు చేయాలని అన్నారు. 2014 జూన్ 2 వరకు పనిచేస్తున్న స్వీపర్ల రెగ్యులర్ చేయాలని, లాస్ట్ గ్రేడ్ పే స్కేలు అమలు చేయాలని అన్నారు. 61సంవత్సరం నుండి రిటైర్డ్ అయిన స్వీపర్లకి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించి, పెన్షన్ రూ.10వేల 500 ఇవ్వాలని అన్నారు. చనిపోయిన స్వీపర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలన్నారు. డిమాండ్‌ల కోసం దశల వారీగా పోరాటాలు చేద్దామని తీర్మానం చేశారు. కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, ఉపాధ్యక్షులు డి.బాబు, ప్రధాన కార్యదర్శి సత్తన్న, సహాయ కార్యదర్శి గంగన్న, కోశాధికారి లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.



ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-నార్నూర్

సామాజిక ఉద్యమాల పితామహుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడిన ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని గుంజాల గ్రామంలో జాతి ఆత్మగౌరవ జెండాను గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ కమిటీని నియమిస్తునట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు అరికిల్ల కేశవ్, అరికిల్ల దశరథ్, బాపురావ్, చిప్పకుర్తి సాంబయ్య, సూర్యవంశీ, ప్రేమ్ కుమార్, అరికిల్ల విజయ్, గ్రామ సర్పంచ్ సావిత్రిబాయి, నాయకులు న్యానేశ్వర్ ఉన్నారు.

బోథ్ : మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవాన్ని పూర్తి చేసుకుని 29వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుడాల స్వామి మాట్లాడుతూ భారత దేశంలో ఇంతటి సుదీర్ఘ కాలంగా నడుస్తున్న ఏకైక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమమని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నడిపిన సామాజిక ఉద్యమం తర్వాత భారతదేశంలో ఇంతటి సుదీర్ఘకాలంగా నడుస్తున్న కృష్ణ మాదిగ నేతృత్వంలో ఒకే ఒక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ పలేపు గణేష్, బోథ్ మండల అధ్యక్షుడు అడ్డిగా స్వామి, బోథ్ పట్టణ అధ్యక్షులు ఎనుగంటి రవి, నాయకులు కారెం రవి, అన్నెపగ అశోక్, వికలాంగుల జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్, దొమ్మటి సాయి, మాకునూరి అఖిల్ పాల్గొన్నారు.

ఇచ్చోడ : ఎమ్మార్పీఎస్ ఉద్యమం 29వ ఆవిర్భావ దినోత్సవం, ఉద్యమ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలు మండలంలోని ఆడేగామ(కె) గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బరుకుంట ఎర్రయ్య, నల్ల గంగన్న, నడుకుంట ఆశన్న, మాదుగుండ్ల నర్సయ్య, దర్శనాల ఊశన్న, పెంట లస్మన్న, బరుకుంట ఉదయ్ కుమార్, నల్ల అభి, బరుకుంట శంకర్ పాల్గొన్నారు.

అనుమతి లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నిర్మల్

అనుమతి లేని శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడంలో విద్యాధికారులు విఫలమయ్యారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శీతాల్కర్ అరవింద్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు మహేందర్ అన్నారు. శుక్రవారం అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాలను సందర్శించారు. డీఈఓ రవీందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. జిల్లా కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుంచి జిల్లా ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతి లేకుండా శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రారంభించారని పేర్కొన్నారు. విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని అన్నారు. గత అనేక సందర్భాల్లో జిల్లా విద్యాధికారికి ప్రభుత్వం నుంచి అనుమతి లేకుండా విద్యాసంస్థల ప్రారంభిస్తున్నారని తెలియజేసిన పట్టించుకోలేదని అన్నారు. ఈ సంవత్సరం 8, 9, 10వ తరగతులకు ప్రభుత్వం అనుమతించలేదని, ఇక్కడున్న యజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ విచ్చలవిడిగా అడ్మిషన్ చేస్తూ, ఫీజులు వసూలు చేస్తూ పుస్తకాలు అమ్ముతూ విద్యార్థుల నుంచి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయమై విద్యాధికారుల దృష్టికి తీసుకు వెళ్తే, వారం కింద జిల్లా విద్యాధికారి సీజ్ చేశారని తెలిపారు. ప్రస్తుతం స్వయంగా పాఠశాలను సందర్శిస్తే యధావిధిగా పాఠశాల కొనసాగుతోందని అన్నారు. యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే డీఈఓనే తరగతులు ప్రారంభించమని చెబితేనే మేము ప్రారంభించామని జవాబు చెబుతున్నారని అన్నారు. ఇలా యాజమాన్యాలు, అధికారులు విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దన్నారు. అనంతరం పూర్తిస్థాయిలో సీజ్ చేసి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని డీఈఓ రవీందర్ రెడ్డికి తమ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అలాగే శ్రీ చైతన్య విద్యా సంస్థను సీజ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్, జిల్లా నాయకులు పరమేశ్వర్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి నవీన్ పాల్గొన్నారు.



రైతులకు అండగా తెలంగాణ ప్రభుత్వం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని, వారి కోసం తాజాగా రూ.304 కోట్లను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిందని డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత మార్చ్, ఏప్రిల్ మాసాల్లో కురిసిన అకాల వర్షాలతో రైతులు నష్టపోయారని అన్నారు. వారి కోసం గత మార్చ్‌లోనే రూ.151కోట్ల నిధులను విడుదల చేసిందని అన్నారు. తాజాగా రూ.304 కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడలేని విధంగా అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే జోగు రామన్న సైతం వ్యక్తిగత విమర్శలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులకు ప్రజలే తగు గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రైతు సమన్వయ జిల్లా అధ్యక్షులు రోకండ్ల రమేష్, ఎంపీపీ గండ్రత్ రమేష్, పరమేశ్వర్, నాయకులు రాజు, సేవ్వా జగదీష్ పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు



నవతెలంగాణ-కుభీర్

ఉద్యోగ బాధ్యతల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి గుర్తింపు ఉంటుందని ఎంపీపీ తూము లక్ష్మీబాయి అన్నారు. కుభీర్ ఎంపీడీఓ కార్యాలయంలో అటెండర్‌గా సేవలందించిన లక్ష్మీబాయి జూన్ 30న పదవీ విరమణ పొందారు. కాగా శుక్రవారం పదవీ విరమణ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అందించిన సేవలను గుర్తించి ఎంపీపీ తూము లక్ష్మీబాయి, జెడ్పీటీసీ అల్కతాయి సంజయ్, కార్యాలయ సిబ్బంది మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు పదవీ విరమణ ఆత్మీయ అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన లక్ష్మీబాయికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. శేష జీవితం సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విశ్వంబర్ సూపరింటెండెంట్ నవనీత్ కుమార్, కోఆప్షన్ సభ్యుడు దత్తుహరి పటేల్, బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్, మండల అధ్యక్షుడు ఎన్నిల అనిల్, మాజీ జడ్పీటీసీ శంకర్ చవాన్, ఎంపీడీఓ, కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామీ, పంచాయతి కార్యదర్శులు, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

ఖానాపూర్ ఇన్‌చార్జి సీఐగా రవీందర్ నాయక్

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

ఖానాపూర్ ఇంచార్జీ సీఐగా రవీందర్ నాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రేఖా నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఇదివరకు సీఐగా పనిచేసిన నారాయణ నాయక్‌కు డీఎస్పీగా పదోన్నతి రావడంతో ఆయన స్థానంలో రవీందర్ నాయక్ బాధ్యతలు తీసుకున్నారు.



బహుజనుల ఆత్మగౌర సభను విజయవంతం చేయాలి

- బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తెర్ల లక్ష్మణ్ యాదవ్



నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రంలో బహుజనుల ఆత్మగౌరవ సభ పోస్టర్లను శుక్రవారం ఆ పార్టీ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ నెల 17న ఇచ్చోడ మండల కేంద్రం షార్ప్ గార్డెన్‌లో నిర్వహించే బహుజనుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని కోరారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సభకు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, ప్రజలు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోకంటి అశోక్, గంగన్న, పెగ్గర్ల అరవింద్, గొంటిముక్కుల ప్రసాద్, వినోద్, రాములు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని వడ్యాల్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతు పనులు జరుగుతున్న దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు వడ్యాల్, కనకపూర్, రాచపూర్ పరిదిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్‌శాఖ ఏఈ మహేష్ తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కడెం : విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సుమన్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 33కెవి లైన్‌ల విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మండలంలోని కడెం, బెల్లాల్, లింగాపూర్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ అనర్హతపై స్టే కోసం వేసిన పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు తిరస్కరించిందని డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బస్టాండ్ ఎదుట ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని న్యాయ వ్యవస్థ, శాసన వ్యవస్థలతో పాటు భావ ప్రకటన స్వేచ్ఛను, పత్రికా స్వేచ్ఛలను హరించి, ప్రజాస్వామ్య వ్యవస్థకు బదులుగా నియంత పాలనను కొనసాగిస్తున్నారని అన్నారు. దేశ అత్యున్నత స్వాతంత్ర్య వ్యవస్థలను తన ఆధీనంలోకి తెచ్చుకొని అరాచక పాలనను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ అల్లూరి సంజీవరెడ్డి, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుడిపల్లి నగేష్, జిల్లా సేవా దళ్ చైర్మెన్ భేదోడ్కర్ మోతిరాం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయి చరణ్‌గౌడ్, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు శాంతన్‌రావు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు నాహీద్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి



నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలలో మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని సూపర్‌వైజర్ శ్రీలత అన్నారు. శుక్రవారం సాధారణ తనిఖీల్లో భాగంగా ఆమె బీర్నంది అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని ఆమె సూచించారు. ఆమె వెంట అంగన్‌వాడీ టీచర్ సరిత ఉన్నారు.

ప్రతి ఓటరు ఈవీఎం, వీవీ ప్యాట్‌లపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రతి ఓటరు ఈవీఎం, వీవీప్యాట్‌లపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈవీఎం ప్రదర్శన కేంద్రాన్ని పరిశీలించి, పలు సూచనలు చేశారు. ప్రయోగాత్మకంగా ఓటు వేసి ఈవీఎం, వీవీప్యాట్‌ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి, ప్రతి ఒక్కరికి ఈవీఎం, వీవీ ప్యాట్‌ల ద్వారా ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ పరిశీలనలో ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలందప్రియా, ఏఓ అరవింద్‌కుమార్, ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

డీఆర్డీఓ సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

టెలికాన్ఫరెన్స్‌కు హాజరు కాలేదనే సాకుతో ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా ఆదిలాబాద్ జిల్లా డీఆర్డీఓ కిషన్‌ను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మనోజ్ అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవనంలో ఆయన మాట్లాడారు. ఏ అధికారి అయినా ఏదైనా సమావేశానికి గైరుహాజరైనప్పుడు ఆయనకు షోకాజ్ నోటీసు లేదా మెమో జారీ చేయాలి కానీ ఇలా హఠాత్తుగా సస్పెన్షన్ చేయటమేంటని ప్రశ్నించారు. ఒక జిల్లాస్థాయి దళిత అధికారి మంచిగా పని చేస్తుండనే ఓర్వలేకనే ఎలాంటి ఆరోపణలు లేకున్నప్పటికీ ఎలాంటి తప్పు చేయకున్నప్పటికీ సస్పెన్షన్ చేయడం సరికాదని అన్నారు. తక్షణమే ప్రిన్సిపల్ సెక్రటరీ డీఆర్డీఓ కిషన్ సస్పెన్షన్‌ను తిరిగి వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి లింగంపల్లి ప్రసన్నకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కత్తి గంగాధర్, జిల్లా కార్యదర్శి తార రవికుమార్, జిల్లా నాయకులు జాంలే నాందేవ్, సిందే సంజయ్, చొప్పదండి భూమన్న, బట్లాడే ఆకాష్ ఉన్నారు.



ఆలయ పునర్‌నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని అడెల్లి శ్రీ మహా పోచమ్మ ఆలయ పునర్నిర్మాణం పనులను శుక్రవారం పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజనీర్ శ్రీరాములు, దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కనక దుర్గ ప్రసాద్‌లు పరిశీలించారు. పనులను త్వరగా పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్ జగన్ మోహన్ రెడ్డికి సూచించారు. అనంతరం బాలలయంలోని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ అయిటి చందు వారిని శాలువాతో సన్మానించారు. వారి వెంట దేవాదాయ శాఖ డీఈ ప్రభాకర్, ఎఈ రామారావ్, ఇన్‌చార్జీ ఈఓ రంగు రవి కిషన్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ రమణారావు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

ఆనువిదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శనివారం 08 జులై 2023

కలప తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-జన్నారం



కలప తరలిస్తున్న ట్రాక్టర్‌ను అటవీశాఖ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. ఇందన్‌పల్లి ఎఫ్‌ఆర్‌ఓ హఫీసుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని కవ్వాల్ నుంచి దేవునిగూడ గ్రామానికి ట్రాక్టర్‌లో నాలుగు టేకు దుంగలు తరలిస్తుండగా అటవీ అధికారులు భోజన్న, శ్రీధర్, పట్టుకున్నారు. పట్టుకున్న కలప దుంగల విలువ రూ.70,000 ఉంటుందని, కలపతో సహా ట్రాక్టర్‌ను ఇందన్‌పల్లి రేంజ్‌కు తరలించినట్లు తెలిపారు.

పారదర్శకంగా ఈపి ఎలక్ట్రిషియన్, ఫిట్టర్లకు వెబ్ కౌన్సెలింగ్

నవతెలంగాణ-నస్పూర్



శ్రీరాంపూర్ ఏరియాలోని వృత్తి శిక్షణ కేంద్రంలో శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియా సీనియర్, జూనియర్ ఈపి ఎలక్ట్రీషన్లకు, ఫిట్టర్లకుశుక్రవారం వెబ్ కౌన్సెలింగ్‌ను కొత్తగూడెం నుండి నిర్వహించారు. ఈ వెబ్ కౌన్సెలింగ్‌లో 47 మంది ఉద్యోగులకు 44 మంది ఉద్యోగులు పాల్గొని వారి సీనియారిటీ ప్రకారం వివిధ ఏరియాలలో ఉద్యోగ నియామకం పొందారు. ఈ కౌన్సెలింగ్ విధానాన్ని ఎస్ఓ టుజీఎం కె రఘుకుమార్, డీజీఎం పర్సనల్ పి అరవిందరావు, ఎస్ఓఎం కె వెంకట రామారావు, ఎస్ఈ ఐఈడి కిరణ్‌కుమార్, డివైపీఎం రాజేశ్వరరావు, సీనియర్ ఐటి ప్రోగ్రామర్ శ్రీనివాస్ పర్యవేక్షించారు.

గంజాయి పట్టివేత : ఇద్దరి అరెస్ట్

నవతెలంగాణ-కాగజ్‌నగర్



ఈజ్‌గాం పోలీసుస్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈజ్‌గాం విలేజ్ నెంబర్ 10లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో విలేజ్ నెంబర్ 10కి చెందిన తరుణ సర్కార్, ఈజ్‌గాంకు చెందిన బికస్ సర్కార్‌లు పట్టుబడగా వారి నుండి 1.5 కిలోల గంజాయి పట్టుకున్నారు. దీని విలువ సుమారు రూ. 30 వేలు ఉంటుందని, పట్టుకున్న గంజాయిని, వ్యక్తులను ఈజ్‌గాం పోలీసు స్టేషన్‌లో అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ సుధాకర్, ఎస్ఐ సందీప్‌కుమార్ తెలిపారు. ఈ తనిఖీలో ఎస్ఐ జగదీష్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది మధు, రమేష్, విజయ్, సంజీవ్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనాలకు భూమిపూజ



నవతెలంగాణ-కోటపల్లి

మండలంలోని బబ్బెరచెలుక, వెల్మపల్లి, లక్ష్మీపూర్, అన్నారం గ్రామపంచాయతీల్లో శుక్రవారం జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి రూ.20లక్షలతో మంజూరైన నూతన గ్రామపంచాయతీ భవనాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామాలకు కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు. భవనాలు లేని పంచాయతీలకు భవనాలు మంజూరు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంత్రి సురేఖ, వైస్ ఎంపీపీ వాల శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



నవతెలంగాణ-జన్నారం

సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు జాడి గంగాధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. వాటిని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉప సర్పంచ్ పద్మ, వార్డు సభ్యులు చిందం చంద్రయ్య, జాడి వెంకట్, జునుగురు మల్లయ్య చిన్నన్న, రవి పాల్గొన్నారు.

కలెక్టరేట్‌కు కార్యాలయాల తరలింపు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్ భవనానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గత నెల 30న ప్రారంభోత్సవం చేయగా కొంతమేరకు పనులు మిగిలి ఉండడంతో మూడు, నాలుగు రోజుల నుండి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేశారు. దీంతో అన్ని కార్యాలయాలు సోమవారంలోపు సమీకృత కలెక్టరేట్ కార్యాలయానికి తరలి వెళ్లాలని కలెక్టర్ బోర్కడే హేమంత్ సూచించడంతో శుక్రవారం పాత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న అదనపు కలెక్టర్ కార్యాలయాలతో పాటు డిఆర్ఓ, సిపిఓ, డిపిఓ కార్యాలయాలు తరలింపు ప్రక్రియ కొనసాగుతోంది. అలాగే బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న జిల్లా విద్యాధికారి కార్యాలయం కూడా కలెక్టరేట్ కార్యాలయానికి తరలిస్తున్నారు. జిల్లా విద్యాధికారి అశోక్, పరీక్షల సంచాలకులు ఉదయ బాబు విద్యాశాఖ కార్యాలయం తరలింపు ప్రక్రియ దగ్గరుండి చూస్తున్నారు. ఏదేమైనా జిల్లా ఆవిర్భావం నాటి నుండి సరైన వసతులు లేకుండా కార్యాలయాలు కొనసాగించిన జిల్లా అధికారులు ప్రస్తుతం అన్ని వసతులతో కూడుకున్న సమీకృత కలెక్టరేట్ కార్యాలయానికి కార్యాలయాలు తరలించడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని ఓవర్‌బ్రిడ్జికి సమీపంలో ఉన్న సాయిబాబా ఆలయంపై రాళ్లతో దాడి చేసిన ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. గురువారం రాత్రి ఈ ఆలయంపై రాళ్లతో దాడి చేయగా అక్కడి వాచ్‌మెన్ తిరుపతికి గాయాలయ్యాయని, తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎండి మోసిన్, సయ్యద్ సికిందర్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

11న సదరన్ క్యాంపు

నవతెలంగాణ - వాంకిడి

11న జిల్లాలో నిర్వహించే సదరన్ క్యాంపును మండలంలోని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని సవాతి సర్పంచ్ కొర్కటె దేవ్‌రావు తెలిపారు. 11న మూగ, చెవిటి, 13న కంటి చూపు, 18న ఎముకలు, 20న మానసిక వైకల్యం కలిగిన వారు జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సదరన్ క్యాంపుకు హాజరు కావాలని తెలిపారు.

కనీస వేతనాల జీఓ అమలులో దొందూదొందే

నవతెలంగాణ-నస్పూర్



సింగరేణిలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికుల కనీస వేతనాల జీవోలను విడుదల చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే విధానాన్ని అనుసరిస్తూ దొందూదొందుగానే ఉన్నాయని కాంట్రాక్టు కార్మిక సంఘం (సీఐటీయూ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు అన్నారు. వేతనాల పెంపుకై పోరుబాటలో భాగంగా శుక్రవారం శ్రీరాంపూర్ డివిజన్ పరిధిలోని ఆర్కే5 గని గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల జీవోలను అమలు చేయడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మొండిగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. దీని మూలంగా కార్మికులు అనేక విధాలుగా నష్టపోతున్నారని, కేంద్ర ప్రభుత్వం 2017లో ఇచ్చిన కనీస వేతనాల జీవో 2022తో ముగిసి సంవత్సరన్నర కాలం గడుస్తున్నా ఇప్పటికీ కొత్త జీవోలను ఇవ్వకుండా కార్మికుల పొట్టలు కొడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2021 జూన్‌లో జీవో నెంబర్ 22న విడుదల చేసినా నేటికీ ఆ జీవోను గెజిట్ చేయకుండా మీనమేషాలు లెక్కిస్తుందని మండిపడ్డారు. కార్మికుల జీతాలను పెంచాలనే ఆలోచన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేదనేది స్పష్టంగా అర్థమవుతోందని తెలిపారు. రాష్ట్రంలో టిఆర్ఎస్, కేంద్రంలో బిజెపి కార్మికుల ఓట్లతో గెలవలేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి దూలం శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు పూర్తిస్థాయిలో ఉండాలి

- ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గిరిజన వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మణెమ్మతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులు పూర్తిస్థాయిలో హాజరయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏటిడబ్ల్యూఓలు వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు అందించే మెనూ పరిశీలించి నివేదిక అందించాలని ఆదేశించారు. సిఆర్‌టిల ఎంపిక ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని, ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థులకు కంప్యూటర్ తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, ఏవైనా మరమ్మతులు ఉంటే సరి చేసుకోవాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో 100 శాతం విద్యార్థులు ఉండేలా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులకు కంప్యూటర్‌పై కనీస జ్ఞానం అందించాలని, క్యాలెండర్ సంవత్సరం ప్రకారం విద్యార్థులకు విద్య బోధన చేయాలని, బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని తెలిపారు. త్వరలోనే డైట్ బిల్లుల చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని, గిరిజన సంక్షేమ పాఠశాలలలో ఉపాధ్యాయుల హాజరుపై అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, వసతి గృహాల వార్డెన్లు పాల్గొన్నారు.

ఎస్టీ హాస్టల్ వర్కర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-నస్పూర్



ఎస్టీ హాస్టల్ వర్కర్ల పెండింగ్ వేతనాలు, ఎరియల్స్ జులై 10లోపు చెల్లించాలని, లేనిపక్షంలో 11న జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. గిరిజన హాస్టల్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ సముదాయంలోని డీటీడీఓ కార్యాలయ ఏవోకు ధర్నా నోటిస్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాల, హాస్టళ్లల్లో పని చేస్తున్న డైలీ వైజ్, పార్ట్ టైం, అన్ని రకాల వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. నెల నెల రావాల్సిన వేతనాలు 8నెలలగా చెల్లించలేదని, పెరిగిన వేతనాల, పెండింగ్ ఎరియర్స్ కూడా ఇవ్వడం లేదని తెలిపారు. కరోనా సమయంలో 42 రోజులు పని చేసిన వేతనం నేటికీ చెల్లించలేదని అన్నారు. ఒకవైపు ప్రతి రోజు నిత్యావసర ధరలు రోజురోజుకూ పెరుగుతుంటే, కుటుంబ పరిస్థితి, పిల్లల చదువులు, ఇంటి అద్దెలు కట్టుకోవడానికి ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వర్కర్ల పరిస్థితి చాలా దారుణంగా మారిందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ వేతనాలు, ఎరియల్స్ జులై 10 లోపు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమయ్య ఇందుబాయ్, సత్తక్క పాల్గొన్నారు.

పిడుగుపడి ఎద్దు మృతి

నవతెలంగాణ - జైనూర్

మండలంలోని జెండాగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని లెండిజాల గ్రామానికి చెందిన మెస్రం విజయ్ ప్రకాష్‌కు చెందిన ఎద్దు గురువారం రాత్రి పిడుగుపడి మృతి చెందింది. రోజు మాదిరిగానే పొలం పనులు చేసి సాయంత్రం పొలం గట్ల మీద ఎడ్లను కట్టేసి మేత వేసి ఇంటికి వెళ్లారు. ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి పిడుగుపడడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఖరీఫ్ పొలం పనుల సమయంలో రూ.45 వేల విలువ గల ఎద్దు మృతి చెందడంతో కుటుంబసభ్యులు కంటతడి పెట్టారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మిరప నారుతో అధిక లాభాలు

నవతెలంగాణ - వాంకిడి

మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన సురేష్ 30సంవత్సరాల నుండి పత్తితో పాటు ఇతర పంటలు సాగు చేస్తూ నష్టాల్లో కూరుకుపోయాడు. దీంతో గత సంవత్సరం నుండి పత్తితో పాటు కూరగాయల పంటలు పండిస్తూ అధిక లాభాలను అర్జిస్తున్నాడు. మిరపకాయ నారు వేసి మూరకు రూ.250 చొప్పున ఇతర రైతులకు అమ్ముతున్నారు. గతంలో మిరప నారు దొరకకపోవడంతో మహారాష్ట్రలోని లకడ్‌కోట్ గ్రామం నుండి తీసుకొచ్చేవారు. ప్రస్తుతం సురేష్ మిరప నారు వేసి ఆర్థికంగా లాభాలు పొందుతున్నాడు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ అజయ్‌కుమార్ మాట్లాడుతూ సురేష్ ఇతరులకు ఆదర్శంగా నిలిచాడని తెలిపారు. రైతులందరూ పంట మార్పిడి పద్ధతి పాటించి లాభాలు గడించాలని కోరారు.

పార్టీ బలోపేతంపై చర్చ



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూర్(టి) నియోజకవర్గంలో బీజేపీ బలోపేతంపై శుక్రవారం హైదరాబాద్‌లో ఆ పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె లక్ష్మణ్‌ను సిర్పూరు నియోజకవర్గ నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు కలిసి చర్చించారు. త్వరలోనే నియోజకవర్గ పర్యటనకు కె లక్ష్మణ్ రానున్నారని ఈ సందర్భంగా హరీష్‌బాబు తెలిపారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ 29వ వారోత్సవం



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని బాబుజగ్జీవన్‌రావు విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోగర్ల పోచయ్య ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరిగినప్పుడే, మాదిగ కులానికి న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పరంగా, సామాజికపరంగా పలు విభాగాల్లో తమకు అన్యాయం జరుగుతోందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు న్యాయం చేయాలని కోరారు. లేనియెడల మరో దఫా పోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు నందిపేట రామయ్య, నాయకులు ఇప్ప శంకర్, ప్రకాష్, గోలేటి భాస్కర్, నందిపేట లక్ష్మణ్ పాల్గొన్నారు.

మందమర్రి : ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలో జెండాను ఆవిష్కరించారు. మందకృష్ణ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జీడీ సారంగం మాట్లాడుతూ హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు చేసి ఆత్మగౌరవం సాధించిన గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ పుట్టక ముందు మాదిగ అని చెప్పుకునే పరిస్థితి కూడా గ్రామాల్లో లేకుండా ఉండేదని, ఇప్పుడు గర్వంగా తాము మాదిగ అని చెప్పుకునే స్థాయికి వచ్చిందంటే అది మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితమే అన్నారు. ఈ కార్యక్రమంలో కంబాల రాజనర్సు, సిరికొండ రవి, సిరికొండ సదానందం, కాంపెల్లి రవి మాదిగ పాల్గొన్నారు.

గిరిజనులకు కంది విత్తనాలు పంపిణీ

నవతెలంగాణ - కాసిపేట

మండలంలోని రొట్టెపల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గిరిజనులకు ఉచితంగా కంది విత్తనాలను పంపిణీ చేశారు. బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ రాజేశ్వర్ నాయక్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో శివ ప్రసాద్, తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం హన్మంతు, ఉప సర్పంచ్ టేకం గంగు, చిక్రం భీము, ఏఈవో అంజలీ, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వెడు కిషన్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం



నవతెలంగాణ-చింతలమానేపల్లి

ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన ఘటన శుక్రవారం గూడెంలో జరిగింది. కొంపరి సంజీవ్ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కరెంట్ లేకపోయేసరికి సంజీవ్ కుటుంబీకులు ఇంట్లో దీపం వెలిగించి ఇంటి ముందున్న వారింట్లో పడుకున్నారు. తెల్లవారుజామున లేచి చూసేసరికి ఇల్లు పూర్తిగా కాలిపోయి ఉంది. ప్రమాదవశాత్తు కాలి ఉంటుందని భావిస్తున్నారు. ప్రాణ నష్టం జరగనప్పటికీ ఇంట్లో ఉన్న పదిహేను బస్తాల వడ్లు, 32 ఎరువు బస్తాలతోపాటు ఇంట్లో ఉన్న సామాగ్రి కాలిపోయింది. విషయం తెలుసుకున్న ఎంపిపి డుబ్బుల నానయ్య, తహసీల్దార్ మస్కూర్ అలీ సంఘటన స్థలానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. తక్షణం సహాయం కింద యాభై కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులతో పాటు రూ.3000 ఆర్థిక సాయం అందించారు. అందించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు డుబ్బుల వెంకన్న, సర్పంచ్ రాఘవరెడ్డి ఉన్నారు.

మూడు రోజులు మధ్యాహ్న భోజనం బంద్



నవతెలంగాణ - కౌటాల

మధ్యాహ్న భోజన కార్మికులు ఈ నెల 10 నుండి టోకెన్ సమ్మె నిర్వహించనున్నట్లు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని శుక్రవారం సీఆర్‌పీ ఉల్లాజీకి అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి మోర్లె నగేష్ మాట్లాడుతూ మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎన్నో రోజులుగా విన్నవించినా ప్రభుత్వం స్పందించడం లేదని, ఈ నెల 10, 11 తేదీల్లో అన్ని మండల కేంద్రాల్లోని ఎంఆర్‌సీ కార్యాలయాల్లో సమ్మె నిర్వహించి 12న కలెక్టర్ కార్యాలయం వద్ద సమ్మె చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జులై 14 తర్వాత ఏ రోజునుండైనా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఆయన వెంట మధ్యాహ్నభోజన కార్మికులు ఉన్నారు.

పాఠశాల అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నస్పూర్

నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని విలేజ్ నస్పూర్‌లో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో రూ.20 లక్షలతో నిర్మించిన రెండు అదనపు గదులను ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు శుక్రవారం ప్రారంభించారు. అలాగే రూ.41లక్షలతో నిర్మించనున్న ఎంఆర్‌సి భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు సంక్షేమ పథకాలతో దేశంలోనే ముందుంటుందని, అలాగే మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, పదో వార్డ్ కౌన్సిలర్ శ్రీపతి సుమతి-మల్లేష్, కౌన్సిలర్లు వంగ తిరుపతి, పూదరి కుమార్, ఎంఈఓ పోచయ్య, నస్పూర్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అక్కూరి సుబ్బయ్య, పట్టణ ఉపాధ్యక్షులు సంతోష్ చారి, బండారి తిరుపతి, 12వ వార్డు అధ్యక్షులు అడ్లకొండ రవి, 17వ వార్డు అధ్యక్షులు రఫీక్‌ఖాన్ పాల్గొన్నారు.

సింగరేణి ఏరియా ఆసుపత్రులను బలోపేతం చేయాలి



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

బెల్లంపల్లి, రామకృష్ణాపూర్, రామగుండంలో ఉన్న ఏరియా ఆసుపత్రులను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నాయకులు, పిసిసి డాక్టర్ సెల్ వైస్ చైర్మన్ దాసరవు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం తిమ్మాపూర్‌లోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రామగుండం సింగరేణి ప్రాంతంలో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడం, దానికి సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌గా నామకరణం చేయడాన్ని స్వాగతిస్తున్నామని, సింగరేణి సంస్థ సాయంతో ఏర్పాటు చేసిన కాలేజీలో కార్మికుల పిల్లలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించడం మరి దారుణమని పేర్కొన్నారు. వెంటనే 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ రిజర్వేషన్లలో కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు రిజర్వేషన్ అమలుపరచాలని, లేని పక్షంలో రాబోయే రోజుల్లో పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సింగరేణి ఆసుపత్రులలో మొత్తం 40మంది వైద్యులకు ప్రస్తుతం నలుగురు మాత్రమే ఉన్నారని, మిగిలిన వైద్యులను కాంట్రాక్టు వైద్యులతో నడిపిస్తున్నారని, ఇది అత్యంత దయనీయ పరిస్థితిని అని తెలిపారు. వెంటనే అవసరమైన వైద్యులను నియమించి ఏరియా ఆసుపత్రులను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావును డిమాండ్ చేశారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ సూచించారు. శుక్రవారం వైద్యారోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బందితో డీఎంహెచ్ఓ సమావేశం నిర్వహించారు. మాతాశిశు సంరక్షణ, వ్యాధి నిరోదక టీకాల కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి సూచనలు చేశారు. సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలను వివరించాలని సూచించారు. రవాణా సౌకర్యాలు లేని గ్రామాల గర్భిణీలను ప్రసవ అంచనా తేది కంటే ముందుగానే ప్రసవ నిరీక్షణ గదులకు తరలించాలని సూచించారు. సిబ్బంది పనితీరులో అలసత్వాన్ని సహించేది లేదని కార్యక్రమ లక్ష్యలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డా. సాధన, శ్రీనివాస్, విజయ సారథి, శ్రీధర్ ఉన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్

గోదావరి వద్ద గంగతెప్పల పండుగ

నవతెలంగాణ-బాసర

సరస్వతీ పుణ్యక్షేత్రం గోదావరి వద్ద శుక్రవారం గంగతెప్పల పండుగ ఉత్సవాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు. వర్షాకాలంలోని ఆషాడ మాసం తొలి శుక్రవారం గోదావరి నది తీరం వద్ద పిండివంటలు చేసుకొని వరి గడ్డితో చేసిన తెప్పలలో పిండి వంటలు ఉంచి గోదారమ్మకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. వర్షాకాలంలో సకాలంలో వర్షాలు కురిసి సంవృద్ధిగా పంటలు పండాలని కోరుతూ గంగా తెప్పలను వదులుతారు. దీంతో గోదారి తీరం భక్తజనసంద్రంగా మారింది. భక్తులు స్థానికంగా ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి



నవతెలంగాణ-జైనథ్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. నాటి నుంచి గ్రామపంచాయతీ కార్మికులు 11వ పీఆర్సీని వర్తింపజేయాలని, పోరాటాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు నిర్వహణకు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి నిత్యం కృషి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మెమో నెంబర్ 48ని తీసుకువచ్చిందని అన్నారు. జీఓ నెంబర్ 51 తీసుకువచ్చి కార్మికుల పని భద్రతను దూరం చేసి మల్టీపర్పస్ వర్కర్స్‌గా మార్చివేసి పని భారాన్ని పెంచిందని అన్నారు. ఈ సమ్మెలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు అడెల్లు, మండల కోశాధికారి తానేరావు, మండల ఉపాధ్యక్షులు దశరథ్, మండల నాయకులు హరిప్రసాద్, ఆనందరావు, అశోక్, సిద్దార్థ్, సునీల్, చీటింగ్ రావు, పునాజీ, శివ్వన్న, రాంజీ, ప్రశాంత్ పాల్గొన్నారు.

బోథ్ : గ్రామపంచాయతీ కార్మికులు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుత చంటి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, ఎంపీడీఓ కార్యాలయంలోని సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. పని ప్రదేశాలలో బట్టలు, సానిటైజర్స్, హెల్త్ కిట్టు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుగా సమ్మె చేస్తున్న కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వ వివక్షత పూరిత వైఖరిని విడనాడాలని, వాళ్ల డిమాండ్లను పరిష్కరించే దిశగా కార్మికులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకొని గ్రామ పంచాయతీ కార్మికులకు సన్మానం చేసి ఇప్పుడు సమ్మె చేస్తున్న కార్మికులను తొలగించాలని మౌఖిక ఆదేశాలు జారీ చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ఏ ఒక కార్మికుడిని తొలగించిన రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమవుతామని, న్యాయబద్ధంగా చేస్తున్న ఈ సమ్మెకు చివరి వరకు కాంగ్రెస్ పార్టీ తరఫున తోడుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్మికులు పాల్గొన్నారు.



కడెం : గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా నాయకులు బి.రాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల



సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాముడు, నర్సయ్య, గంగవ్వ, లక్ష్మి పాల్గొన్నారు.

తాంసి : గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వన్నెల అశోక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ కోసం నిరవదిక సమ్మె చేస్తున్నారు. వారికి సంఘీభావంగా కాంగ్రెస్ పార్టీ తరపున మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కౌడల సంతోష్,



నారాయణ, రజఅలి, వామన్‌రెడ్డి ఉన్నారు.

తలమడుగు : గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో పాల్గొని మాట్లాడుతూ వివిధ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు రూ. 26 వేలు వేతనం ఇవ్వాలని అన్నారు. ఆదివారం పండుగ సెలవులు ఇవ్వాలని అన్నారు. బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు మోహన్, రాజేశ్వర్, భూమన్న, గణేష్, సుధాకర్, కిరణ్ కుమార్, దశరథ్, శంకర్, రవి, రాకేష్, గఫూర్, వివిధ గ్రామాల నుండి వచ్చిన పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

నార్నూర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, మండల అధ్యక్షులు బానయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రెండో రోజు సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు 11వ పీఆర్సీని వర్తింపజేయాలని అన్నారు. పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. సమ్మెలో మండలంలోని వివిధ గ్రామపంచాయతీ కార్మికులు బాపురావు, కొద్దు, జాదవ్ జ్ఞానేశ్వర్, అరవింద్, అమృత్, దినేష్, సంతోష్ ఉన్నారు.

సిరికొండ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సంఘం నాయకులు రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం రెండో రోజు సమ్మెలో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ధృపతబాయికి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామ పంచాయతీల్లో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకోవడం తప్ప, కనీస గౌరవ వేతనం ఇవ్వడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు జలపతి, శ్రీనివాస్, మారుతి, ఎల్లుబాయి, గౌరు, విజయ్ పాల్గొన్నారు.



రైతు రుణమాఫీ కాంగ్రెస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-సిరికొండ

ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయడం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ఏఐసీసీ సభ్యుడు నరేష్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా రాహుల్ గాంధీపై కక్షపూరితంగా అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ గాంధీచౌక్‌లో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత కోసం ఇంటికో ఉద్యోగం ఇస్తానని నమ్మి మోసం చేశాడని అన్నారు. నిరుద్యోగుల కోసం నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. దళిత గిరిజన కుటుంబాలకు మూడు ఎకరాల భూమి ఇస్తానని, ముస్లింలకు, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ పెంచుతామని హామీ ఇచ్చాడే తప్ప చేసిందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల సాయం, కౌలు రైతులకు రూ.15వేల పెట్టుబడి సాయం, నిరుద్యోగుల కోసం రెండు లక్షల ఉద్యోగాలను, ఆడబిడ్డలకు రూ.500 కే గ్యాస్ సిలిండర్ ను అందజేస్తామని అన్నారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12వేల ఆర్థిక సాయం అందజేస్తామని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కోటేశ్వర్, వసంత్‌రావ్, సిరికొండ, గుడిహత్నూర్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఇమామ్, కరుణాకర్, నాయకులు లక్ష్మణ్, మాధవ్ పటేల్, ఆసిఫ్, గంగారాం, కపిల్, గజానంద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని తీసుకెళ్లి బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు కోమటిరెడ్డి మల్లారెడ్డిని నూతన మండల అధ్యక్షుడుగా ప్రకటించడంపై శుక్రవారం పార్టీ నాయకులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నూతన మండల అధ్యక్షుడుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, ఆదేశాలు జారీ చేసిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్‌కి ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా నియమించినందుకు పార్టీ పటిష్టతకు నిరతంతరంగా శ్రమిస్తూ పార్టీ అధికారంలోనికి వచ్చే విధంగా నా వంతు ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొమ్ము విజయ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగంపల్లి చంద్రయ్య, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్, గిరిజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి జాదవ్ సునీల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పుర్క బాపురావు, పృథ్వీరాజ్, రాజన్న ఉన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-దండేపల్లి

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తోందని బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి విజిత్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఇంటింటికి బీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పనిచేస్తున్నారని పేద మధ్యతరగతి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజయ్య, వైస్ ఎంపీపీ పసర్తి అనిల్ కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎత్తి పోస్తున్న ఎల్లంపల్లి

నవతెలంగాణ-హాజీపూర్

ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ఎత్తిపోస్తుంది. ఈపాటికే కురువాల్సిన వర్షాలు కురువక పోవడంతో కాళేశ్వరం నీటిని మోటార్ల ద్వారా ఎల్లంపల్లిలోకి ఎత్తి పోస్తూ ఇక్కడి నుంచి మిడ్‌మానేరు, ఇతర అవసరాలకు తరలిస్తున్నారు. దీనికి ఎల్లంపల్లి కేంద్ర బిందువుగా మారింది. ప్రస్తుతం పార్వతి పంప్ హౌజ్ నుండి మోటార్ల ద్వారా 1044 క్యూసెక్కుల నీటిని ఎల్లంపల్లికి తరలించారు. దీంతో ప్రాజెక్ట్ నీటి మట్టం 13టీఎంసీలకు చేరింది. ఇక్కడి నుంచి నంది పంప్ హౌజ్ నుండి 6300 క్యూసెక్కుల నీటిని ఎగువకు సరఫరా చేస్తున్నారు. ఇదీ కాక హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్‌కు 331క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నారు.

ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో శాంతిభద్రతల పరిరక్షణ ప్రజల సహకారంతో చేపట్టడం జరుగుతుందని పట్టణ సీఐ జవ్వాజి సురేష్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి బదిలీ తర్వాత స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిల్లాలో చేసిన అనుభవం ఉందని తెలిపారు. టేకం లక్ష్మి కేసు సమయంలో జైనూర్ ఎస్సైగా చేశానని తెలిపారు. అక్కడి నుంచి సీసీఎస్‌లో చేసి, ఆదిలాబాద్ ట్రాఫిక్‌లో చేశానని అన్నారు. ప్రస్తుతం జమ్మికుంట సీఐగా పనిచేసి ఎన్నికల ప్రక్రియలో భాగంగా బదిలీపై జిల్లా కేంద్రానికి వచ్చానని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతగానో అవసరమని అన్నారు. సమాజంలో జరుగుతున్న కొన్ని విషయాలు తమ దృష్టికి వచ్చే అవకాశం ఉందని, వాటిని తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు.

పాఠశాలలో మొక్కలు నాటిన ఏపీఓ

నవతెలంగాణ - బెజ్జూర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో శుక్రవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా ఏపీఓ చంద్రయ్య మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ అడ్డూరి రాజేష్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కోండ్ర నరేందర్‌గౌడ్, నాయకులు తెలంగాణ జావిద్, రంగు సురేష్‌గౌడ్‌చ, చిప్పకుర్తి వెంకటి, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గం రవి, కార్యదర్శి పేదం తుకారాం, హైస్కూల్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనాథ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, జమీల్, కపిల్, పుణేష్, నాగుల రవి, గ్రామస్తులు గుమ్ముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మొబైల్‌ఫోన్ బాధితుడికి అప్పగింత

నవతెలంగాణ - వాంకిడి

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా పోలీసులు స్వాధీనం చేసుకొని బాధితుడికి అప్పగించారు. గురువారం మండలంలోని కమాన గ్రామానికి చెందిన వందిర్ల పెంటయ్య తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేపట్టి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకొని పెంటయ్యకు అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్ మాట్లాడుతూ ఎవరైన ఫోన్ పోగొట్టుకున్నట్టయితే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన సీఈఐఆర్ టెక్నాలజీతో పూర్తి వివరాలను నమోదు చేస్తే సెల్‌ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా పోయిన సెల్‌ఫోన్‌ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తనకు సెల్‌ఫోన్ అందించడంతో సీఐ, ఎస్ఐకి బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ సేవలపై అవగాహన



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని కజ్జర్ల గ్రామంలో శుక్రవారం ఆర్టీసీ కల్పిస్తున్న సేవలపై ఆ గ్రామ బస్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్ అవగాహన కల్పించారు. టీ-9 టిక్కెట్లు, వికలాంగుల బస్సు పాసులతో పాటు ఆర్టీసీ అందిస్తున్న సౌకర్యాలను శ్రీనివాస్ వివరించారు. అతి తక్కువ రవాణా చార్జీలతో తీసుకెళ్తున్నటువంటి టీఎస్ఆర్టీసీ సేవల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కాకర్ల ప్రశాంత్, గ్రామస్తులు ప్రమోద్, ఆకు నారాయణ, తలారి రమాకాంత్, అగ్గిమల్ల స్వామి, అగ్గిమల్ల గంగాధర్, వేల్పుల ప్రేమ్‌కుమార్, లింగన్న, సుభాష్ రత్నాల సునీల్ పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో దివ్యాంగుల సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా పలువురు దివ్యాంగులు మాట్లాడుతూ వివిధ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన దివ్యాంగులకు అందేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. గ్రూప్-2, 3,లకు స్టడీ సర్కిల్ ల ద్వారా శిక్షణ అందిస్తున్నామని, అర్హులైన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దళితబంధు, బీసీ కులవృత్తుల రుణాలు, మైనారిటీ శాఖ ద్వారా అందించే రుణాల మంజూరు నిబంధలు ప్రకారం అందించడం జరుగుతుందని అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన దివ్యాంగులకు రుణాల మంజూరుకై చర్యలు తీసుకోవాలని మెప్మా, పరిశ్రమలు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. రిమ్స్‌లో ఏ ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లోని ఉద్యోగాల ఎంపికలో వికలాంగుల కోటను అమలు చేయాలని, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీలో రోస్టర్ పాయింట్ ప్రకారం ఎంపిక చేయాలనీ అధికారులను ఆదేశించారు. సదరం క్యాంపులను నిర్వహించి అర్హులైన దివ్యాంగులకు సర్టిఫికెట్‌లను అందజేయాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వికలాంగుల సౌకర్యార్థం ర్యాంపును ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రమేష్ రాథోడ్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి మిల్కా, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, వివిధ శాఖల అధికారులు, దివ్యాంగుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యారంగా సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నిర్మల్

విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సింగరి వెంకటేష్ అన్నారు. శుక్రవారం నూతన సమీకృత కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా విద్యారంగ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించడం లేదని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించలేదని విమర్శించారు. విద్యాశాఖ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పూర్తి స్థాయిలో అందించలేదని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఏ ఒక్క పోస్టును కూడా ప్రభుత్వం భర్తీ చేయలేదని అన్నారు. అంతటా ఇన్‌చార్జీ ఎంఈఓలతోనే విద్యాశాఖ నడుస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పెట్టే మధ్యాహ్న భోజనానికి సరిపడా బడ్జెట్ సరిపడని మెనూనే మార్చారన్నారు.. ఇదిలా ఉంటే ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా ఫీజులు దోపిడీ చేస్తున్నారని అన్నారు. పుస్తకాలు, యూనిఫామ్స్ పాఠశాలల్లోనే బహిరంగంగానే అమ్ముతున్నారని విమర్శించారు. కనీస నిబంధనలు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తూ, విద్యా హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రయివేటు విద్యాసంస్థల్లో 25 శాతం ఉచిత అడ్మిషన్లను అమలు చేయడం లేదని అన్నారు. ప్రయివేటు స్కూళ్లలో ఫీజు నియంత్రణ చట్టాన్ని చేయడంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. వెంటనే సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు దిగంబర్, సంతోష్, లక్ష్మణ్, రాజు, జగన్, ధనరాజ్ పాల్గొన్నారు.



హామీలు నెరవేర్చడంలో బీఆర్ఎస్ నాయకులు విఫలం

నవతెలంగాణ-బేల

ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నాయకులు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత అన్నారు. శుక్రవారం ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోనాల, దేవుజి గూడ, రంఖం, గ్రామాలలో డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సంజీవ్‌రెడ్డితో పాటు పార్టీ శ్రేణులతో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలతో పాటు రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ వివరాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గంద్రత్ సుజాత మాట్లాడుతూ అర్హులైన వారికి పెన్షన్లు, రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, సంక్షేమ పథకాలు అమలు జరుగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకకాలంలో రైతు రుణమాఫీతో పాటు రైతుబంధు, అదే విధంగా రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇల్లు కట్టించే కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాందాస్ నాక్లే, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫైజుల్లా ఖాన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ వామన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ గుండావార్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అశోక్, పట్టణ అధ్యక్షుడు నగేష్, పట్టణ మాజీ అధ్యక్షుడు వసిమ్, అఖిల్, మడావి చంద్రకాంత్, అవినాష్ గోడే, విపిన్ ఠాక్రే, ఠాక్రే శంకర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి, కన్య ప్రభాకర్‌రెడ్డి, గ్రామస్తులు భగవాన్‌రావు పటేల్, బిర్షవ్, సూర్యబాన్ ఉన్నారు.

గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్

నవతెలంగాణ - కాసిపేట

మందమర్రి ఏరియాలోని కాసిపేట గనిపై శుక్రవారం దీర్ఘకాలంగా విధులకు గైర్హాజరవుతున్న కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. గైర్హాజరవడం వల్ల వచ్చే నష్టాలపై గని మేనేజర్ అల్లావుద్దీన్ అవగాహన కల్పించారు. ఆర్థికంగా నష్టపోతారని, సక్రమంగా విధులకు హాజరు కావాలని సూచించారు. హాజరు శాతాన్ని పెంచి కార్మికుల సమస్యలను తెలుసుకొని వారికి సరైన విధంగా సహకారాన్ని అందించేందుకు యాజమాన్యం సిద్ధంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో రక్షణాధికారి సునీల్ కుమార్, టీబీజీకేఎస్ ఫిట్ సెక్రెటరీ బైరి శంకర్, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి లక్ష్మీ నారాయణ, కార్మికులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కార్పొరేట్ సెలూన్లను రద్దుచేసేలా జీఓను తీసుకురావాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కార్పొరేట్ సెలూన్లను రద్దుచేసేలా జీఓను తీసుకురావాలని, తమ కులవృత్తిని కాపాడాలని నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం సభ్యులతో కలిసి మాట్లాడారు. ఈ నెల 11న నిర్వహించ తలపెట్టిన నాయిబ్రాహ్మణ సేవా సంఘ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. పట్టణంలోని సరస్వతినగర్‌లోని సంఘ భవనంలో జరిగే ఈ సమావేశానికి 18 మండలాల సంఘం బాధ్యులు, అధ్యక్ష, కార్యదర్శులు పెద్దమొత్తంలో తరలివచ్చి సంఘం బలోపేతానికి, నూతన జిల్లా కార్యవర్గం ఎన్నికకు సంబంధించి, తమ విలువైన సలహాలు, సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. అలాగే ఇతర కులస్తులు క్షౌరశాలలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా కులవృత్తికి విఘాతం కలిగే అవకాశముందని, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కొత్తగా సెలూన్లు ఏర్పాటు కాకుండా ప్రభుత్వమే నిలువరించేలా చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

ప్రశాంతంగా ఆర్జీయూకేటి కౌన్సెలింగ్ ప్రారంభం

నవతెలంగాణ-బాసర

ఆర్జీయూకేటీ యూనివర్సిటీలో పీయూసీ ప్రథమ సంవత్సర విద్యార్థుల ప్రవేశాలకు కౌన్సిలింగ్ శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమైంది. క్యాంపస్‌లోని ఆకాడమిక్ బ్లాక్‌లో విద్యార్థుల సర్టిఫికెట్ పరిశీలన ప్రశాంతంగా ప్రారంభమైంది. మొదటి రోజు 500 మంది విద్యార్థులకు గాను 459 మంది విద్యార్థులు హాజరు కాగా, 41 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని డైరెక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. బాసర గ్రామానికి చెందిన నానెం నవ్యకు మొదటి ఎంపిక ధృవపత్రాన్ని డైరెక్టర్ సతీష్ కుమార్ అందజేసి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు ఈనెల 24వ తేదీన క్యాంపస్‌లో విద్యార్థులు రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని, నూతన విద్యార్థులకు అవగాహన సదస్సును వారం రోజుల పాటు నిర్వహిస్తామని తెలిపారు. ఆగస్టు 1వ తేదీ నుంచి అకాడమిక్ ఇయర్ ప్రారంభమవుతుందన్నారు. కౌన్సెలింగ్ ప్రక్రియలో కోఆర్డినేటర్ చంద్రశేఖర్, కోఆర్డినేటర్లు పావని, దత్తు, సభ్యులు కుమార్ రాగుల, శ్రీకాంత్, అడ్మిషన్స్ కమిటీ సభ్యులు హరికృష్ణ, సునీత, కృష్ణ, సంతోష్‌రెడ్డి, అధ్యాపకులు ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూసి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.